వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 27 నవంబర్ 2022

## వైఎస్ వివేకా హత్యకేసు సీబీఐ దర్యాప్తులో పలు అనుమానాలు

**- మేజిస్ట్రేట్ ఎదుట వాంగ్మూలం ఇచ్చిన శంకర్‌రెడ్డి భార్య తులశమ్మ**

**పులివెందుల, నవంబరు 26, ప్రభాతవార్త :**

మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సీబీఐ చేస్తున్న దర్యాప్తులో భాగంగా పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, విచారణలో సీబీఐ పలు అంశాలను పరిగణలోకి తీసుకోలేదని దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి సతీమణి తులశమ్మ మేజిస్ట్రేట్ ఎదుట వాంగ్మూలం ఇచ్చినట్లు తెలిసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 21న పులివెందుల కోర్టులో ఆమె పిటిషన్ దాఖలు చేయగా 9నెలల తరువాత పిటిషన్‌పై ఈరోజు విచారణకు రాగా దీని విషయమై తులశమ్మ వాంగ్మూలాన్ని పులివెందుల కోర్టులో నమోదు చేశారు.

శనివారం మేజిస్ట్రేట్ ముందు సీబీఐ విచారణ గురించి ఆమె వివరిస్తూ వివేకా హత్యకేసు సీబీఐ దర్యాప్తులో పలు అంశాలు ముడిపడివున్నాయన్నారు. ఆ కోణంలో సీబీఐ దర్యాప్తు జరపడం లేదని ఆరోపించారు. ఈ కేసులో వివేకా అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డిని, వివేకా బావమరిది శివప్రకాష్‌రెడ్డిని అలాగే కొమ్మా పరమేశ్వర్‌రెడ్డిని, రాజేశ్వర్‌రెడ్డిని, నీరుగుట్టు ప్రసాద్‌లను దర్యాప్తులో భాగంగా సీబీఐ విచారించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని ఆమె మెజిస్ట్రేట్‌కు విన్నవించుకున్నట్లు తెలిసింది.

## ముఖ్యమంత్రి సభ ఏర్పాటక్లు అధికారుల కసరత్తు

**మదనపల్లె, నవంబర్ 26**

**ప్రభాతవార్త :**



సభా ఏర్పాట్లు పరిశీలిస్తున్న జేసి

సిఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి మదనపల్లెకు రానుండడంతో సభా ఏర్పాట్లు అధికారులు తిరిగి కసరత్తు చేత్తున్నారు. రెండు రోజుల క్రితం జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారి, ఆర్డీఓ మురళి, మున్సిపల్ కమీషనర్ ప్రమీళలు సభ ఏర్పాట్లును పరిశీలించారు. బిటి కళాశాల మైదానంలో హెలిప్యాడ్ ఏర్పాట్లును పరిశీలించం జరిగింది. వాతావరణం మార్పిడి వల్ల వాయిదాపడిన విషయం తెలిసిందే. అయితే ఈనెల 30న సిఎం మదనపల్లెకు రానున్నట్లు అధికార వర్గాలు తెలిపారు.

# రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత

### భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో డిఆర్వో గంగాధర్ గౌడ్

**కడప, నవంబర్ 26 ప్రభాతవార్త :**





రాజ్యాంగ పరిరక్షణ.. మన అందరి బాధ్యత అని.., అందుకోసం దేశ పౌరుడిగా ప్రతి భారతీయుడు తన వంతు కృషి చేయాలని.. జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర గౌడ్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని స్పందన హాలులో 73 వ "భారత రాజ్యాంగ దినోత్సవం" పురస్కరించుకుని.. భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి డిఆర్వో గంగాధర గౌడ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావులు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ.. భారతీయ పౌరుడిగా రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి, అభ్యున్నతిని కాంక్షించి.. డా. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ గ్రంథాన్ని 1949 నవంబర్ 26న జాతికి/దేశానికి అంకితం చేసి.. ప్రపంచ చరిత్రలో భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని పరిమళింపజేసిన విషయాన్ని.. మనం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ త్యాగానికి, కృషికి, మొండి పట్టుదలకు, నిజాయితీకి, నిబద్ధతకు, చిత్తశుద్ధికి, క్రమశిక్షణకు, అకుంఠిత దీక్షాదక్షతకు.. నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఆయన మేథా నిరతికి.. రెండు చేతులు జోడించి హృదయ పూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు విధులు/బాధ్యతలు కూడా చాలా ముఖ్యమని ఆయన అన్నారు. అనంతరం భారత రాజ్యాంగ గ్రంథంలోని ప్రియాంబుల్/ప్రవేశిక/పీఠిక ను ఆయన చదివి వినిపించారు. అనంతరం.. భారతీయ జీవన గమనాన్ని ప్రతిబింబించే విలువైన సాధనం రాజ్యాంగాన్ని పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి తోపాటు కలెక్టరేట్ లోని అన్ని విభాగాల సూపరింటెండెంట్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో..

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.అర్ అంబేద్కర్ ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ కాపాడాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి పి.వేణుగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. విలువలతో కూడిన మన రాజ్యాంగం కల్పించిన హక్కులను ఆస్వాదించే ప్రతి ఒక్కరూ.. ఆ విలువలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నవ యుగ, సమ సమాజం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి స్ఫూర్తిని ఇవ్వాలని.. భారత పౌరుడిగా తమ వంతు బాధ్యతగా కృషిచేస్తామని... ఆ శాఖ ఉద్యోగులతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు.

## భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

### జిల్లా అదనపు జడ్జి కృష్ణన్ కుట్టి





**రాయచోటి, నవంబర్ 26 ప్రభాతవార్త :**

రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా అదనపు జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా అదనపు జిల్లా జడ్జి, శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, అడ్వకేట్ నాగేశ్వరరావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత ఆంగ్లేయుల పరిపాలన చట్టాలకు స్వస్తిపలికి రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రూపుదిద్దుకొన్న భారత రాజ్యాంగాన్ని నవంబరు 26న భారత రాజ్యాంగ అసెంబ్లీ దత్తత తీసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గుర్తుచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దార్శనికతను తెలియజేస్తూ రాజ్యాంగం కులమతాలకు అతీతంగా అందరికీ సమాన హక్కులు కల్పించిందని ప్రతి విద్యార్థి ప్రాథమిక హక్కులు తెలుసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను గురువులను గౌరవించి జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. భారత రాజ్యాంగంలోని జ్యుడీషియల్ విభాగం స్వతంత్రంగా పనిచేస్తుందని ప్రతి భారతీయుడి హక్కులకు, గౌరవానికి భంగం కలగకుండా రక్షణ కల్పిస్తుందని వివరించారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 70 సంవత్సరాల కిందట దేశంలోని పరిస్థితులను అంచనా వేసుకుని ప్రతి ఒక్కరికి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి రిజర్వేషన్లు ప్రవేశపెట్టారని అభిప్రాయపడ్డారు .రాజ్యాంగం కల్పించిన వివిధ హక్కులతో ప్రతి పౌరుడు స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నారని, పేద బడుగు బలహీన వర్గాల కోసం అంబేద్కర్ ఎంతగానో శ్రమించారని,ఆయన జీవిత చరిత్ర ప్రతి ఒక్కరిలోనూ ఎంతో ప్రేరణ కలిగిస్తుందని తెలియజేశారు .ప్రతి విద్యార్థి రాజ్యాంగ విలువలు పై అవగాహన పెంచుకుని సమ సమాజ అభివృద్ధికి పాటుపడాలని తెలియజేశారు. విభిన్న జాతుల మతాల సంస్కృతుల సమ్మేళనాలను క్రోడీకరించి భిన్నత్వంలో ఏకత్వాన్ని రాజ్యాంగ రూపకల్పన ద్వారా తెలియజేయడం జరిగిందని అడ్వకేట్ నాగేశ్వరరావు గారు అభిప్రాయపడ్డారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన చిత్రలేఖనం మరియు ఎలక్యూషన్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ , ఎన్ ఎస్ ఎస్ అధికారి కరుణాకర్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశ పౌరులకు భారత రాజ్యాంగం గొప్ప మార్గనిర్దేశం

**డిఆర్వో సత్యనారాయణ**



**రాయచోటి, నవంబర్ 26 ప్రభాతవార్త :**

భారత రాజ్యాంగం దేశ పౌరులకు గొప్ప మార్గనిర్దేశమని జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డిఆర్ఓ సత్యనారాయణ, డా. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సదర్భంగా డి ఆర్ ఓ సత్యనారాయణ మాట్లాడుతూ.... భారత రాజ్యాంగం దేశ పౌరులకు స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించిందన్నారు. పౌరులందరికీ కొన్ని హక్కులు కల్పించడం ద్వారా స్వేచ్ఛగా మాట్లాడటం, సమాన న్యాయం పొందడం జరుగుతోందన్నారు. భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదా అధ్యక్షులుగా రూపొందిన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమన్నారు. ప్రతి ఇంట్లో భారత రాజ్యాంగము ఉండాలని తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ అన్ని హక్కులు కల్పించాలనే ఉద్దేశ్యంతో డా. బిఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిచుకొన్న రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26 న ఆమోద ముద్ర వెయ్యడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగము ప్రస్తావన చదవడం ద్వారా మన రాజ్యాంగ గొప్పతనంను మనం అర్థం చేసుకోనవచ్చునని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రతి ఏడాది నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ ప్రస్తావన ప్రతిజ్ఞను డిఆర్ఓతో పాటు కలెక్టరేట్ సిబ్బంది చదివారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో బాలకృష్ణ, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని ఒక తాటిపై నడిపిన ఘనత మన రాజ్యాంగానిది

**ఎస్‌పి అన్బురాజన్**

**కడప క్రైం, నవంబరు 26, ప్రభాతవార్త:**



73వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకొని త్యాగాలను, వివరించారు. అనంతరం కార్యాలయ అధికారులు, సిబ్బందితో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయిం చారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశాన్ని ఒక తాటి పై నడిపే రాజ్యాంగం మనదన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్ ఎస్ఎస్‌వీ కృష్ణారావు, జమ్మలమడుగు డీఎస్పీ నాగరాజు, ఆర్ఐలు శ్రీని వాసు లు, మహబూబ్‌బాషా, జార్జ్, వీరేష్, సోమశేఖర్ నాయక్, డీసీఆర్‌బీ ఇన్ స్పెక్టర్ శంకరయ్య, కోర్టు మానిటరింగ్ సెల్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ రావు, ఆర్ఎస్సైలు, పోలీసు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయానికి రాజ్యాంగమే హద్దు

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

**రైల్వేకోడూరు, నవంబరు 26 ప్రభాతవార్త**



దేశ చరిత్రలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే హద్దు అని అంతకుమించిన ఏ హక్కు ఉండదని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాన రహదారిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన నియోజకవర్గ నాయకులతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారతదేశ చరిత్రలో అంబేద్కర్ ఆశయం రాజ్యాంగం ముఖ్య ఘట్టమని ఆయన అన్నారు. నిరుపేదలకు, బడుగు బలహీనవర్గాలకు ఆయన రాసిన రాజ్యాంగం ఒక గొప్ప ఆయుధమని ఆయన అన్నారు. దేశ చరిత్రలో అంబేద్కర్ ఆశయానికి రాజ్యాంగం పెద్ద నిఘంటువు అని, సమాజంలోని ప్రతిఒక్కరు ఆయన ఆశయ సాధనకు కృషి చేసి ఆయన మంచిమార్గాన్ని ఎను న్నకోవాలని ఆయన కొనియాడారు. ఇప్పటికే ఆయన రాజ్యాంగం ద్వారా ఎన్నో పదవులు నిరుపేదలు, దళితులు, మైనార్టీలు, నిమ్నజాతి వర్గాలకు ఆయుధమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, రైల్వేకోడూరు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, పుల్లంపేట వైసిపి సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, కోడూరు మస్తాన్, ఆదాం, బిసి మానటరింగ్ సభ్యులుబత్తల సుబ్రమణ్యం, వైసిపికి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం : ఎమ్మెల్యే**

నిరుపేదలు అనారోగ్యరీత్యా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ముఖ్యమంత్రి వారికి అండగా సిఎం సహాయ నిధిని అందజేస్తున్నారని, బాధితులు వీటిని ఒకవరంగా భావించాలని ఆయన అన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని కొంతమంది అనారోగ్యంగా ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధిని స్థానిక వైసిపి కార్యాలయంలో కొల్లం గంగిరెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోట శివసాయి, రమేష్, జనార్ధన్‌రాజు, ఆదినారాయణ, బుల్లెట్ శివ, రమణారెడ్డి, సుదర్శన్‌రాజు, రాజారెడ్డి, సర్పంచ్‌లు హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, గోపి, చియ్యవరం విష్ణు, మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, బుడిగి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**పెండ్లిమర్రి, నవంబరు 26, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి మండలంలో శనివారం ఇసుకపల్లి పంచాయతీలో నూతన సచి వాలయ భవనాన్ని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, జిల్లా పరిషత్ వైస్‌ఛైర్మన్ బాల య్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ప్రజలకు సచివాలయం అందుబాటులో ఉంటారనే ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థను సీఎం జగన్ ఏర్పాటు చేశారన్నారు. ప్రజ లకు సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండి వారి సమస్యల పరి ష్కా రానికి చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు ఉదయ్‌భాస్కర్ రాజు, ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్, సింగిల్ విండో నాగేంద్రరెడ్డి, ఆర్ఏఈ సుబ్బయ్య, సర్పంచ్ గంగాదేవి, నాగమల్లారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజంపేటలో అంగరంగ వైభవంగా

# అయ్యప్పస్వామి గ్రామోత్సవం





య్యప్పస్వామి గ్రామోత్సవం, రథంపైన కొలువుదీరిన వినాయకుడు, అయ్యప్పస్వామి, సుబ్రమణ్యంస్వామి, కలశాలతో కన్యస్వాముల ఊరేగింపు

**రాజంపేట అర్బన్, నవంబరు 26 ప్రభాతవార్త**

రాజంపేట పట్టణంలో అయ్యప్పస్వామి గ్రామోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. భువనగిరిపల్లె ముఖద్వారం సమీపంలో వెలసిన అయ్యప్ప ఆలయంలో గ్రామోత్సవాన్ని పురస్కరించుకొని తెల్లవారుజామునుంచే హోమాలు మొదలయ్యాయి. హోమం అనంతరం కలశపూజ నిర్వహించారు. అనంతరం వినాయకుడు, అయ్యప్ప, సుబ్రమణ్యంస్వామి ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం రథోత్సవంపై గ్రామోత్సవాన్ని నిర్వహించారు. గ్రామోత్సవం వెంట కన్యస్వాములైన అయ్యప్పలు కలశాలతోను, మహిళల దీపాలతోను బాలికలు కోలాటమాడుతూ గ్రామోత్సవంలో పాల్గొన్నారు. కత్తి స్వాములు, జంట స్వాములు గ్రామోత్సవంలో ఆయుధాలతో పేటపుల్లి ఆడారు. పాతబస్టాండులో భారీగా బాణాసంచ పేల్చారు. వందలాది మంది అయ్యప్ప భక్తులు గ్రామోత్సవంలో పాల్గొన్నారు. ప్రధాన రహదారి, ఆర్ఎస్‌రోడ్డు, రెడ్డివారివీధి, బండ్రాళ్లవీధి మీదుగా అమ్మవారిశాల వైపు గ్రామోత్సవం సాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పాల ప్రకాష్, గురుస్వాములు సత్యనారాయణ, వెంకటేశ్వర్‌రెడ్డి, చంద్రమౌళి, నాగరాజు, రమేష్, వెంకటరెడ్డి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ మహాశయా మీ ఆశయానికి తూట్లు

**పంతగాని నరసింహప్రసాద్**



**రైల్వేకోడూరు, నవంబరు 26 ప్రభాతవార్త**

అంబేద్కర్ మహాశయా ఆంధ్రప్రదేశ్‌లో మీ రాజ్యాంగం అమలు కాలేదని, రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతోందని రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ అన్నారు. శనివారం భారతరాజ్యాంగ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి తన కార్యాలయంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం పూర్తి స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌లో అమలు కాలేదని ఆయన ఆవేదన చెందారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నీతివంతమైన సుపరిపాలన అందించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్, సూరి, దళిత నాయకులు కూని చంద్రయ్య, అమర్, కస్తూరి దినేష్, అమర్, హరితో పాటు తెలుగు దేశంపార్టీకి చెందిన అభిమానులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**ఎమ్మెల్యేచే పలు ఆటో స్టాండ్లు ప్రారంభం**

**పీలేరు, నవంబరు 26 ప్రభాతవార్త:**



పీలేరు పట్టణంలో క్రాసు రోడ్డు కూడలిలో వైఎస్సార్ టీయూసీ ఆధ్వ ర్యంలో శనివారం ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి పలు ఆటో స్టాండ్లును ప్రారం భించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ వైఎస్సార్ టీయూసీ బలోపేతానికి నావంతు కషి చేస్తానని భరోసా కల్పిం చారు. అన్నమయ్య జిల్లాలో ఆటో కార్మికులందరూ వైఎస్సార్ టీయూసీ యూని యన్‌లో చేరి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పొందాలని గౌరవ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆటో కార్మికులకు వాహన మిత్రలాంటి పలు పథకాలను ప్రారంభించి కార్మికులకు అండగా నిలిచారని ఇది దేశంలో ఎక్కడా అమలు కాలే దని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ టీయూసీ జిల్లా నాయకులు చిన్న యల్లప్ప, గౌరవ సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా, వైసీపీ కన్వీనర్ దండు జగన్ మోహన్‌రెడ్డి, కంభం భాస్కర్‌రెడ్డి, వైఎస్ ఎంపీపీ చలపతి, మాజీ సర్పంచి హుమయూన్, గడిబాషా, అంగన్‌వాడీ రాష్ట్రకన్వీనర్ చిన్నమ్మ, స్తానిక వైఎస్సార్ టీయూసీ నాయకులు జయరామచంద్రయ్య, బాబు, షబ్బీర్, ఆటో నాయకులు ఖాసీం, బాబ్జీ వసీం, రమణ, రమేష్, సురేష్, కుమార్, సుధాకర్, హమాలీ యూనియన్ నాయకులు పీ.వి.రమణ, రెడ్డెప్ప, కార్మికులు పాల్గొన్నారు.

## నకిలీ సర్టిఫికెట్ల బాగోతంపై విచారణ చేపట్టాలి

**కమలాపురం, నవంబరు 26, ప్రభాతవార్త:**

జిల్లాలో నకిలీ సర్టిఫికెట్లతో ఐసీడీఎస్‌లో ఉద్యోగాలు పొందిన అంగన్‌వాడీ వర్కర్లపై చర్యలు తీసుకోవాలని అనేక మార్లు ఆందోళన చేపట్టినా సర్టిఫికెట్ల బాగోతాన్ని బయట పెట్టినా నకిలీ సర్టిఫికెట్లు నేరుగా అధికారులకు ఇచ్చినా ఇంత వరకు అధికారులు చర్యలు తీసుకోవడంలో మీన మేశాలు లెక్కిస్తూ నకిలీ సర్టిఫికెట్ల విషయంలో విచారణకు సైతం ససేమిరా అంటున్న కమలాపురం సీడీపీవోపై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ కమలాపురం ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. కలెక్టర్‌కు పిర్యాదు చేశామని, కెలెక్టరు ఆదేశాల ప్రకారం నకిలీ సర్టిఫికెట్లపైన విచారణ చేసి నివేదిక ఇవ్వాలని తెలిపినప్పటికీ ఐసీడీఎస్ అధికారులు ఏమాత్రం స్పందించడం లేదన్నారు.

## రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సులు

**కడప లీగల్, నవంబరు 26, ప్రభాతవార్త:**




రాజ్యాంగ దినోత్సవం వరకట్న వ్యతిరేకదినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు, ప్రతిజ్ఞలు శనివారం నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఎస్.సోలమన్‌రాజు, జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.కవిత పాల్గొని సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబరు 26వ తేదీ రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటామని దీనినే సంవిధాన దివస్ అని కూడా అంటారన్నారు. కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సీఎస్ మూర్తి, 5వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఇంతియాజ్ అహ్మద్, 4వ అద నపు జిల్లా న్యాయమూర్తి గీత, సీనియర్ సివిల్ జడ్జీ ప్రదీప్‌కుమార్, మొదటి ఏడీఎం నందిని, ఎక్సైజ్ మెజిస్ట్రేట్ హేమ స్రవంతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ మోతీలాల్, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, వైవీయూ ప్రిన్సిపల్ కృష్ణా రెడ్డి, ప్రొఫెసర్ వినోదిని, యూనివర్శిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

## హౌసింగ్ డేతో లబ్దిదారులకు అవగాహన : కమిషనర్

**మదనపల్లె, నవంబర్ 26 ప్రభాతవార్త :**

ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి శనివారం హౌసింగ్ డేతో లబ్దిదారులకు అవగాహన కల్పించడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ ప్రమీళ తెలిపారు. శనివారం పోతబోలు లేవుట్‌ను సందర్శించి లబ్దిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఇండ్లుమంజూరైన లబ్దిదారులందరూ సకాలంలో ఇళ్ళు నిర్మించుకోవాలన్నారు. నిర్మించుకొన్న వారికి బిల్లులు కూడా సకాలంలో ఇవ్వం జరుగుతుందన్నారు. లబ్దిదారులకు డ్వాక్రా సంఘాల నుంచి రుణసౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇండ్లను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో రామస్వామిరెడ్డి, ఏఈలు దీనదయాల్‌రాజు, ఈశ్వర్‌రెడ్డి, నోడల్ అధికారులు నాగరాజు, రెడ్డిమస్తాన్, సహదేవ, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్తీక వన మహోత్సవ కార్యక్రమం

పీలేరు, నవంబరు 26 ప్రభాతవార్త:



కార్తీక మాసం సందర్భంగా స్థానిక మండలంలోని శివరామపురం గ్రామంలో వెలసిన శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో బ్రాహ్మణసేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం కార్తీక వన మహోత్సవ కార్యక్రమం జరుపుకున్నారు. ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం, గణపతి హోమం, రుద్ర హోమం, పూర్ణాహుతి, మంగళహారతి, శ్రీభ్రమరాంభ మల్లికార్జునస్వామి వారి కళ్యాణోత్సవ కార క్రమాలు వేదపండితుల ఆద్వర్యంలో అత్యంత వైభవంగా జరుపుకున్నారు. అనంతరం సంఘ సర్వసభ్య సమావేశం సాంస్కతిక కార్య క్రమాలు గార్గేయనదిలో కార్తీక దీపోత్సవం, జరుపుకున్నట్లు నిర్వాహకులు తెలి పారు. పీలేరు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి బ్రాహ్మణులు పాల్గొన్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బ్రాహ్మణుల సేవాసంఘం ప్రెసిడెంటె శేషగిరిరావు, సెక్రటరీ ఫణీంద్ర శర్మ, రామసుబ్రమణ్యం, వెంకటేశ్వర్లు, మయూరినాథ్, శ్రీధర్, సురేష్, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకై సామాజిక శక్తులన్నీ ఐక్యం అవ్వాలి

పీలేరు, నవంబరు 26 ప్రభాతవార్త:



మండల పరిధిలోని ప్రజా సంఘాల ఆద్వర్యంలో స్తానికి అంబేద్కర్ కూడలిలో నీలిరంగు జెండాను ఆవిష్కరించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి 73వ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈసమావేశంలో ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రపంచ మేధావి, స్వాతంత్ర్య సమరయోధుడు సామాజిక వివక్షతపై సమర శంఖం పూరించిన సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన,కమిటీకి ఛైర్మన్‌గా ఉండటమే కాకుండా 2సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి రాజ్యాంగాన్ని నిర్మించిన అది ప్రమాదంలో ఉందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు యర్రప్ప, ధరణీ కుమార్, మౌలా, సుభాష్, మల్లికార్జున, గట్టప్ప, రాజమ్మ, పాలకుంట శ్రీని వాసులు, ముల్లంగి కష్ణయ్య, ఎర్రబల్లి మల్లికార్జున, హరినాయక్, కేశవ, భాను మిద్దె భాను ప్రకాష్, రెడ్డెయ్య, నాగేంద్ర, షాహీన్‌షా, పార్ధ పాల్గొన్నారు.

## అంబేద్కర్ అందరి వాడు

కడప వైద్య విభాగం, నవంబరు 26, ప్రభాతవార్త:

కడప నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బహుజన రచయిత, లెక్చరర్ చీపాటి రాజేశ్వరరావు రచించిన పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు బి.నారాయణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథు లుగా శ్రీనివాసులురెడ్డి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు మల్లెల లింగారెడ్డి, నర్రెడ్డి తులసిరెడ్డి, తదితరులు పాల్గొని అంబేద్కర్ అందరి వాడని ముక్తకంఠంతో కొనియాడారు. అంబేద్కర్ అందరివాడు పుస్తకాన్ని జిల్లా ప్రముక యువ కవి వక్త సామాజిక ఉద్యమ నేత ఈశ్వర్ సమీక్ష చేశారు. మరియు ప్రధాన ఉపాన్యాసం చేస్తూ సభికులను ఆకట్టుకున్నారు. రచయిత రాజేశ్వరరావు మాట్లాడుతూ అంద రూ ఈ పుస్తకాన్ని చదవాలని కోరారు. అంబేద్కర్ అందరికి మార్గదర్శకుడని తెలిపారు. తనను ప్రోత్సహించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు వాహనాలకు వేలం

రామసముద్రం, నవంబర్ 26 ప్రభాతవార్త :

రామసముద్రం పోలీస్‌స్టేషన్ వివిధ కేసుల్లో, ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు నేడు ఆదివారం వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు. ఈ వాహనాలను అన్నమయ్య జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 10గంటలు రామసముద్రం పోలీస్ స్టేషన్ వద్ద బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కసూర్బాగాంధీ గురుకుల పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం

కేవి.పల్లె, నవంబరు 26 ప్రభాతవార్త:



మండల పరిధిలో వగళ్లలో ఉన్న కస్తూరిభాగాంధీ గురుకుల పాఠశాలలో 73వ రాజ్యాంగ దనోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ రెడ్డిబాషా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రావణి మాట్లాడుతూ విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎంఈఓ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలు క్రీడలలో పాల్గొన్న విద్యార్థులు స్వాతి, కావ్య, పావని, జోషిత, మమత, రమ్య, హేమావతి, శిరీషాకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు అందజేశారు.

## జగనన్న పక్కా ఇళ్ల నిర్మాణాలపై దృష్టి పెట్టండి : డీడీఓ

తంబళ్లపల్లె, నవంబరు 26, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో జగనన్న పక్కా ఇళ్ల నిర్మాణాలపై అధికార యంత్రాంగం దృష్టి పెట్టాలని డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి లక్ష్మీపతి ఆదేశించారు. శనివారం ఆయన తంబళ్లపల్లె-1, 2 జగనన్న లేఅవుట్లలో పర్యటించారు. ఈ సందర్భంగా సచివాలయంలో అధికారులతో జరిపిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు అన్ని రకాలుగా పూర్తి సహకారం అందించాలన్నారు. ఉచిత ఇసుక, ఇళ్ల నిర్మాణాలకు కావాల్సిన సామగ్రి, పంపిణీతో పాటు బిల్లులు చెల్లింపులో ఆలస్యం చేయరాదన్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, ఎంపీడీవో ఆనంద్‌కుమార్, సర్పంచులు శ్రీనివాసులు, నీలూ మైనుద్దీన్, ఎంపీటీసీలు కరీం, సరోజమ్మ, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య ఫలాలను ప్రతి ఒక్కరికి అందిద్దాం

తంబళ్లపల్లె, నవంబరు 26, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల కేంద్రంలో 73వ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దార్ కళావతి, ఎంపీడీవో కార్యాలయంలో మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, జడ్పీ హైస్కూల్‌లో ప్రిన్సిపల్ హేమంత్‌కుమార్, యూపీ స్కూల్లో ఎంఈవో త్యాగరాజు, ఐటీఐలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, పోర్టు కార్యాలయంలో కన్వీనర్ నరసింహులు రాజ్యాంగ విలువలను నెమరువేసుకున్నారు. ప్రపంచంలోనేఅతి పెద్ద ప్రజాస్వామ్య దేవంగా భారతదేశం నిలవడం ఆ ఘనత అంబేద్కర్‌కు దక్కిందని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆనంద్‌కుమార్, సీసీ రమణ, సర్పంచులు నీలూమైనుద్దీన్, శ్రీనివాసులు, ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, వివేకానంద, గంగిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు మలాథియన్ పిచికారి

తంబళ్లపల్లె, నవంబరు 26, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం ఆర్ఎన్ తాండా పంచాయతీ ఎద్దులవారికోటలో దోమల నివారణకు మలాథియన్ పిచికారి కార్యక్రమం మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రామానుజులు చేపట్టారు. శనివారం ఆయన మారుమూల గ్రామాల్లో పారిశుద్ధ్యంపై విస్తృతంగా తనిఖీలు చేశారు. నీటి నిలువతో పాటు పరిసరాల్లో మురికినీరు ప్రవహించకుండా చూడాలని, తాగునీరు కాచి వడబోసి తాగాలని, వేడి పదార్థాలు భుజించాలన్నారు. దోమలు ప్రబలి మలేరియా, టైఫాయిడ్, డెంగీ, విష జ్వరాలు ప్రభలే ప్రమాదముందని కావున దోమ తెరలు వాడాలన్నారు. అనంతరం మురికి నీటి కాలువలలో మలాథి యన్ పిచికారి చేయించారు. ఆయన వెంట వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

కాశినాయన, నవంబరు 26 ప్రభాతవార్త :

మండలంలోని కోడిగుడ్లపాడు గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించడం జరిగింది. మంగల వాయిద్యాలతో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని కన్నుల పండువగా అయ్యప్ప భక్తులు నిర్వహించారు. అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించడం జరిగింది. పలువురు అయ్యప్ప గురుస్వాములు, దీక్షాపరులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. అరటి మండపాలతో గుడి నిర్మించి హరిహర పుత్రుడు శబరిమలై అయ్యప్ప స్వామికి పచ్చ తోరణాల మధ్య అభిషేకం ఘనంగా నిర్వహించారు. 18 కలశాలతో ప్రతి మెట్టుకు ఒక కలశంతో కర్పూర జ్యోతులు వెలిగించి 18 మెట్లకు సాక్షాత్తు శబరిమలైలో జరిగే అభిషేకం ఎలా ఉంటుందో అదే విధంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. గురుస్వాములతో పాటు మణికంఠలు, కన్య స్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామికి కుంకుమార్చనతో పాటు గణపతి పూజ, కలశ పూజ, గణపతి హోమం, అయ్యప్ప స్వామి తీర్థ ప్రసాదాల వినియోగం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అయ్యప్ప స్వాములకు, అయ్యప్ప భక్తులకు బిక్ష ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొని అభిషేకం ఘనంగా నిర్వహించారు.

## ఇసుక రీచ్‌లో యథేచ్ఛగా అక్రమ రవాణా

కమలాపురం, నవంబరు 26, ప్రభాతవార్త:



స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారుల పర్యవేక్షణ లోపం వలనే వెదురూరు ఇసుక రీచ్‌లో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని కడప జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. కమలాపురం తెదేపా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వెదురూరు పెన్నానదిలో సంవత్సరానికి రూ.2లక్షలతో 4.87 హెక్టార్ల విస్తీర్ణంతో ఒక మీటరు లోతు వరకు మాత్రమే ఇసుక తోడుకోవ డానికి ప్రభుత్వం జయప్రకాష్ పవర్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు టెండరు వచ్చిందని కానీ నేటి వరకు ఇసుక క్వారీ నిర్వాహకులు పగలనక, రేయనక నిత్యం వందలాది లారీలతో అతి భారీ యంత్రాలతో ఇసుకను అక్రమంగా తరలి స్తున్నారని ఆగ్రమం వ్యక్తం చేశారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ బెదిరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు కమలాపురం మండల కన్వీనర్ రాఘవరెడ్డి, తెలుగుయువత మండల అధ్యక్షుడు ఎర్రబల్లి చిన్న సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## దినేష్ మృతిపై వీడని మిస్టరి

రామసముద్రం, నవంబర్ 26 ప్రభాతవార్త :



మండలంలోని కాప్పల్లి పంచాయితీ పోతురాజు పల్లెకి చెందిన దినేష్ మృతిపై వీడని మిస్టరిగా మారిందని తల్లిదండ్రులు ఆవేదన చెందారు. జవహర్ నవోదయ పాఠశాల నుంచి మైగ్రేషన్ చదువులకు బీహార్ వెళ్ళిన దినేష్ హఠాత్తుగా మృతి చెందడంపై తండ్రి గంగరాజు సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. దినేష్ వాడుకలోని చరవాణి సమాచారాన్ని తీసివేశారని, పుస్తకంలో రాసుకొన్న రాతలను చించివేయడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నట్లు తెలిపారు.

## 28న త్యాగరాజ స్వామి 9వ ఆరాధన మహోత్సవం

కమలాపురం, నవంబరు 26, ప్రభాతవార్త:

కమలాపురం నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీ సద్గురు త్యాగ రాజ స్వామీ 9వ ఆరాధన మహోత్సవం ఈనెల 28, జరుగుతుంది. త్యాగరాజ స్వామి వారి చిత్రపటంతో ఊరేగింపుగా వవేదిక అయిన టీటీడీ కల్యాణ మండం వరకు సాగుతుందని కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి త్యాగరాజ స్వామి అభిమానులు హాజరవుతున్నారని అందరూ ఆహ్వానితులే అని నాయీ బ్రాహ్మణ కమిటీ సభ్యులు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో రాజ్యాంగ దినోత్సవం

పెండ్లిమర్రి,నవంబరు26, ప్రభాతవార్త




ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రధానాచార్యులు ప్రసాద్‌బాబు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎంపీడీవో అల్తాఫ్ హాజరై ప్రసంగించారు. భారత రాజ్యాంగం గొప్పతనాన్ని, విశిష్టతను, ప్రత్యేకత గురించి వివరించారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ గొప్పదనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు రామకృష్ణ, మోహిద్దీన్, చెండ్రాయుడు సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

రామసముద్రం, నవంబర్ 26 ప్రభాతవార్త :



రామసముద్రం మండలంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు శని వారం నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ రాజ్యాంగ సృష్టికర్త అని కొనియాడారు. ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు రాజ్యాంగం గురించి క్షున్నంగా ఉపాధ్యాయులు వివరించారు. ఇందులో భాగంగానే విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఆటల పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. వీటిలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముని స్వామినాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలి

పెండ్లిమర్రి, నవంబరు 26, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని తహసీల్దారు ఉదయ్ భాస్కర్‌రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాల ఓబయ్య, పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం

వాల్మీకిపురం, నవంబరు 26ప్రభాతవార్త:



మండలం వ్యాప్తంగా శనివారం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని మాల మహానాడు ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జరుపుకున్నారు. స్తానిక పాత బస్టాండు, మండలంలోని చింతపర్తి గ్రామాలలో గల బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు శివయ్య మాట్లాడుతూ రాజ్యాంగం రచించడం కోసం అంబేద్కర్ ఎన్నో కష్టాలను ఎదుర్కోవడమే కాక తన భార్య బిడ్డలను సైతం వదులుకొని రాజ్యాంగం రచించారని భారత రాజ్యాంగ ప్రవేశిక 26 నవంబరు 1949న రాజ్యాంగ సభచే ఆమోదించబడి 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కషిచేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వీరభద్రయ్య, తెదేపా ఎస్సీ సెల్ నియోజక వర్గ అధ్యక్షులు అగస్త్యేశ్వర మండల మాలమహానాడు అధ్యక్షులు భాస్కర్, జిల్లా యూత్ అధ్యక్షులు జంగం సునీల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, కిశోర్, నాగార్జున,దిలీప్‌కుమార్, బాల ప్రకాష్, సూర్యనారాయణ, సుబ్రమణ్యం, అశోక్‌కుమార్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ వ్యూహంతో కాంగ్రెస్ తులసిరెడ్డి

కడప ఏడురోడ్లు, నవంబరు 26, ప్రభాతవార్త:



2024 ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ పంచముఖ వ్యూహంతో ఎదుర్కొంటుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డా.నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శనివారం కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు ఎండగడతామన్నారు. కేంద్రం రాష్ట్రాన్ని ఏ విధంగా అన్యాయం చేసిందో ప్రజలకు వివరించి చెబుతున్నామన్నారు. ప్రత్యేక హోదా కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని అన్నారు. కేంద్రం రాయలసీమ ఉత్తరాంధ్ర లను కూడా అన్యాయం చేసిందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, నగర అధ్యక్షుడు విష్ణుప్రీతంరెడ్డి, బండిజకరయ్య, నజీర్‌అహ్మద్, సత్తార్, చార్లెస్, విజయభాస్కర్, విజయ్, ఆరీఫుల్లా, చంద్రశేఖర్‌రెడ్డి, ఆలీఖాన్, ప్రసాద్ గౌడ్, కుళాయప్ప, గొర్ల శ్రీనివాసులు, బాబు, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, నాగరాజు, వేణుగోపాల్‌రెడ్డి, గౌరీ, లోకేశ్వరి, మల్లికా బేగం, వేణుగోపాల్, ఆనంద్, సూర్యుడు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో రాజ్యాంగ దినోత్సవం

ప్రొద్దుటూరు నవంబర్ 26, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణం స్థానిక రామేశ్వరం కథాలయంలో శనివారం 73వ భారతరాజ్యాంగ దినోత్సవం సందర్భంగా చైతన్య సాంఘిక సేవాసంఘం అధ్యక్షులు కరుమూరు వెంకట రమణయ్య ముఖ్య అతిథిగా హాజరై భారతరాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద వ్యవస్థగా భారత్‌కు ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య గుర్తింపు గౌరవం ఉన్నా యన్నారు. ప్రజాస్వామ్య విలువలను సామాజిక ఆర్థిక రంగాలలో దేశ రాజకీయ వ్యవస్థ కూడా మనం ఆదర్శంగా తీసుకోగలుగుతామన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్, శ్రీనివాసుల రెడ్డి వెంకటరమణ, రామన్న, పాఠకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం

జమ్మలమడుగు, నవంబరు 26, ప్రభాతవార్త:



జమ్మలమడుగు తెదేపా కార్యాలయంలో శనివారం తెదేపా ఇన్‌ఛార్జి చదిపి రాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాజ్యాంగ నిర్మాత గొప్పదనాన్ని వివరించారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ పాలనలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అని ప్రజలు గగ్గోలు పెడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 5వేలకు పైగాకోర్టు దిక్కరణ కేసులు ఎదుర్కొంటోందన్నారు. 2021 స్థానిక సంస్థల కమిషనర్ రమేష్ కుమార్‌పై రాష్ట్ర ప్రభుత్వం చేసిన దాడిని చరిత్ర ఎప్పటికీ మరిచిపోలేదన్నారు. కార్యక్రమంలో రమణారెడ్డి, తులసింరెడ్డి, రాయల కిరణ్,ఖదీర్, నర సింహారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సుధీర్‌రెడ్డి, లక్ష్మీనారాయణరావు, నెల్సన్, ఫిలీప్, ఐజయ్య, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతీయులకు రాజ్యాంగం పవిత్ర గ్రంథం : భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, నవంబరు 26, ప్రభాతవార్త



భారతదేశంలోని అన్ని మతాల వారికి రాజ్యాంగం పవిత్ర గ్రంథమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగం ఆమోదించిన రోజు సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ డిసెంబరు 9 1946 రోజున రాజ్యాంగ రచన ప్రారంభమై 1949 నవంబరు 26న పూర్తి చేయబడి ఆమోదించడం జరిగిందని తెలిపారు. అంబేద్కర్ అందరి వాడని ఆయన అన్ని మతాల వారికి కావాల్సిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేపరాలలో బాదుడే బాదుడు

జమ్మలమడుగు, నవంబరు 26, ప్రభాతవార్త:



జమ్మలమడుగు నియోజకవర్గంలోని మైలవరం మండలం వేపరాల గ్రామం లో శనివారం బాదుడే బాదుడు కార్యక్రమంలో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ప్రజలపై బాదుడును వివరించారు. కార్యక్రమంలో రవి, వెంకట సుబ్బయ్య, సుబ్బరాయుడు, బుజ్జి, రాజేష్, ఓబులేసు, మునిశేఖర్, సీతారామయ్య, శ్రీనివాసులు, ఉపేంద్ర, మోషే, తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభి మానులు పాల్గొన్నారు.

## కోర్టులో రాజ్యాంగ దినోత్సవం

జమ్మలమడుగు, నవంబరు 26, ప్రభాతవార్త:

జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జీ షేక్ బాబా ఫకృద్దీన్ శనివారం సెలవులో ఉండడంతో జడ్జీ ఆదేశాల మేరకు కోర్టు సిబ్బంది రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

కడప వైద్య విభాగం, నవంబరు 26, ప్రభాతవార్త:



1జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు ఆర్టీసీ బస్టాండు వద్ద గల డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వివిధ కులాలకు చెందిన తెదేపా నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నగర ఉపా ధ్యక్షుడు, 15వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండా సుబ్బయ్య, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నాదెళ్ల దస్తగిరి, నగర మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇమ్రాన్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నబీకోట శ్రీనివాసులు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సి.కె.దిన్నె దూదేకుల నజీర్, నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఇమ్రాన్, బసిరెడ్డి రమణారెడ్డి పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీసుబ్రమణ్యస్వామి కళ్యాణోత్సవం

వాల్మీకిపురం, నవంబు 26 ప్రభాతవార్త:



పట్టణ పడమర పొలిమేరలోని ధర్మాపథంలో వార్షికోత్సవాలలో భాగంగా విశేష పూజా కార్యక్రమాలే జరిగాయి. షిరిడిసాయి సాలిగ్రామ తిరునారాయణ ధార్మిక సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఉద యం ఆలయంలో సుప్రభాతసేవ, మూల వర్లకు అభిషేకం, అర్చన,తోమాలసేవలతో పూజలు నిర్వహించారు. భోగోత్సవ మూర్తులైన వల్లీదేవసేన సమేత శ్రీసుబ్ర మణ్యస్వామిలను నూతన వధూవరులుగా అలంకరణలు చేసి కళ్యాణవేదికపై ఆశీనులు గావించారు. మామిడి తోరణాలు, పష్పాలతో అలంకరించిన కళ్యాణ వేదిక, మంగళవాయిద్యాలు వేదపండితులు మంత్రో చ్చారణలు, విశేష భక్తజనం నడుమ సుబ్రమణ్యస్వామి కళ్యాణం కమనీయంగా సాగింది,. సాయంత్ర ఊంజల్ సేవ అనంతరం రాత్రికి విశేషలంకరణతో వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామిని సింహవాహనంపై ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపకులు శ్రీనివాసా చార్యులు, అర్చకులు అనిల్‌స్వామి, అభిరామ్, మురళీమోహన్, వెంక టేష్‌బాబు, సోమశేఖర్‌రెడ్డి, రమణారెడ్డి, పవన్, రమేష్, ఆలయకమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## 73వ రాజ్యాంగ దినోత్సవం

కడప వైద్య విభాగం, నవంబరు 26, ప్రభాతవార్త:



భారత 73వ రాజ్యాంగ దినోత్సవాన్ని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కడపలో శనివారం జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మీడియా రాష్ట్ర ఛైర్మన్ డా.నర్రెడ్డి తులసి రెడ్డి రాజ్యాంగ పీఠికను చదవగా పార్టీ శ్రేణులు అనుకరించారు. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు సంగటి మనోహర్, ప్రముఖ వక్తగా, బండి జకరయ్య అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. సంగటి మనోహర్ రాజ్యాంగం గురించి అనేక విషయాలు కాంగ్రెస్ శ్రేణులతో పంచుకున్నారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు సంగటి మనోహర్‌ను దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో తులసిరెడ్డి, నీలి శ్రీనివాసరావు, విష్ణు ప్రీతంరెడ్డి, బండి జకరయ్య, సత్తార్, నజీర్ అహ్మద్, చీకటి చార్లెస్, మల్లెం విజయభాస్కర్, విజయ్‌కుమార్, ఆరీఫ్, బాబు, ప్రసాద్‌గౌడ్, కుళాయప్ప, గొర్ల శ్రీనివాసులు, సాదిక్ అలీ, ఆనంద్, వేణుగోపాల్, సూర్యుడు, సుబ్బారెడ్డి, సుశీల్ కుమార్, బండి ప్రసాద్, ఓబులేసు, గంగాధర్, రసూల్, ఇంతియాజ్, మాబు పీరా, లోకేశ్వరి, మల్లికా బేగం, అమీన్‌పీర్ పాల్గొన్నారు.

## అప్సర్‌ఖాన్ ఉదారత

కడప ఏడురోడ్లు, నవంబరు 26, ప్రభాతవార్త:



చలి తీవ్రత పెరుగుతున్న కారణంగా కడప పట్టణం ప్రకాష్‌నగర్‌లోని హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్న 40 మంది అనాథ విద్యార్థులకు అప్సర్ ఖాన్ ఫౌండేషన్ అధినేత అప్సర్ ఖాన్ శనివారం తన వంతు సహాయంగా స్వెట్టర్లు పంపిణీ చేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అనాథ పిల్లలకు అండగా ఉండి వారికి చదువుకునేందుకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించి వారి కోసం అందరూ ఉన్నారనే భరోసా కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆయనతో పాటు సఖీ ఫౌండేషన్ రహమతున్నీషా పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

కడప ఏడురోడ్లు, నవంబరు 26, ప్రభాతవార్త:



జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని రాజ్యాంగ పితామహుడు డా.బి.ఆర్.అంబబేద్కర్ చిత్రపటానికి కడప జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లింగారెడ్డి, అమీర్ బాబు, వికాస్ హరికృష్ణ మీడియాతో మాట్లా డుతూ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శమని అన్నారు. సమావేశంలో పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, ఐటీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహా, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె.సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ

ప్రొద్దుటూరు నవంబర్ 26, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో 21 వ వార్డు అలీ బేగ్ వీధిలో కాలువల నిర్మాణానికి 20 లక్షల అంచనా వ్యయంతో శనివారం ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయాలకు విడుదల చేసిన నిధుల నుండి 534 మీటర్ల కాలువలు నిర్మించేందుకు శ్రీకారం చుట్టా మన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో ప్రజలకు కావలసిన మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు త్వరితగతిన పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్ కొవ్వూరు స్వాతి కృష్ణ చైతన్య రెడ్డి వైసిపి నాయకులు కాకర్ల నాగేశ్వరరెడ్డి మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు మేరకే ఇళ్ల తొలగింపు : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు నవంబర్ 26, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణం వాజ్పేయినగర్ వాసుల ఇళ్లను అత్యున్నత న్యాయ స్థానం రాష్ట్ర హైకోర్టు తీర్పు మేరకే రెవెన్యూ అధికారులు పోలీసుల సహాయంతో తొలగించారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వివరించారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన మీడియాతో రెవెన్యూ అధికారులు శుక్రవారం వాజపేయి నగర్‌లోని పేదల ఇళ్లను తొలగించిన నేపథ్యంలో ఆయన వివరణ ఇచ్చారు కోర్టు తీర్పును తప్పని చెప్పలేక ధర్మమని సూచించలేక స్థానిక ఎమ్మెల్యేపై బురదల్లే ప్రయత్నం మాను కోవాలన్నారు నిజంగా చిత్తశుద్ధి ఉంటే పేదలకు సహాయం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కోర్టు ఆదేశాలను గౌరవించి ధర్మాన్ని నిలబెట్టే క్రమం లో ఎలాంటి పదవులనైనా త్యజించేందుకు సిద్ధమని పేర్కొన్నారు. కేవలం రాజ కీయ ప్రజా ప్రయోజనాలకై పేదలు దళితులని చెప్పుకొని ధర్మానికి న్యాయానికి విరుద్ధంగా వ్యవహరిస్తే సమాజంలో చులకనై పోతారని అన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్ వరికూటి ఓబుల రెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి పాల్గొన్నారు.

## అన్నిదానాల్లోకి అన్నదానం గొప్పది

ప్రొద్దుటూరు నవంబర్ 26, ప్రభాతవార్త



అన్ని దానాలలో అన్నదానం గొప్పదని ప్రతి మానవునికి సంతృప్తి నిస్తుందని తలంచి ప్రొద్దుటూరు పట్టణంలో ప్రతి శనివారం పౌర్ణమి రోజున అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు. శనివారం స్థానిక అన్వర్ థియేటర్ సమీపంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో అభాగ్యులకు నిరాశ్రయులకు పాదచారులకు ప్రయాణికులకు భోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్న చల్లా రాజగోపాల్ అభినందనీయుడు అన్నారు కార్యక్రమంలో బిసి చైతన్య సమాఖ్య ప్రధాన కార్యదర్శి గుర్రప్ప, చల్లా రవిశంకర్ యాదవ్, రామచంద్ర రాజు, రమేష్ రాజు, నాయి బ్రాహ్మణ సంఘం శ్రీనివాసులు రామయ్య గౌడ్, శంకర్, భాస్కర్ గౌడ్, అక్రమ్, రమణ, ప్రసాద్ జయచంద్ర, నల్లం రవిశంకర్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

ముద్దనూరు నవంబర్ 26, ప్రభాతవార్త



జగనన్న హౌసింగ్ కాలనీలలో ఇళ్లను నిర్మించుకుంటున్నా లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, ముద్దనూరు ఎంపీడీవో వెంకట రమణారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండ లం, బందలకుంట గ్రామంలోని జగన్ జగనన్న హౌసింగ్ కాలనీలో హౌసింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జగనన్న హౌసింగ్ కాలనీలలో అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించేందుకు సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమం లో హౌసింగ్ ఏఈ అధికార సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కరా రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి పాతర

### టిడిపి నాయకులు ఆగ్రహం



బి.కొత్తకోట, నవంబర్ 26

ప్రభాతవార్త :

రాష్ట్రంలో జగన్ పాలన లో ప్రజాస్వామ్యానికి పాతర వేశారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మట్టి కలిసిందని టిడిపి అసెంబ్లీ పోల్ కోఆర్డినేటర్ కుడుం శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షుడు నారాయణ స్వామి రెడ్డి లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మాజీ ఎమ్మెల్యే జి శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు బి.కొత్తకోటలో భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా టిడిపి నాయకులు ఈ రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వినతి పత్రం సమర్పించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి బదులు రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ బంగారు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్, మాజీ ఉపసర్పంచ్ పాగొండ షమీవుల్లా, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్, చాకన రాజా, అమ్మ భవన్ ప్రకాష్, రాధాకృష్ణ, ఆంత్రప్ప నాయుడు, గంజి మోహన్, దేవుడు నాగరాజు, శిల్ప అంజి, బీరంగి ఆనంద్, ఆంజనేయులు, కాశి పల్లి నరసింహులు, జల్లా రామప్ప, నారాయణ, దినేష్, రంగారెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి నేత సురేష్‌నాయుడు హత్య కేసు నిష్పక్షంగా దర్యాప్తు చేయాలి

### సీనియర్ నేత చమర్తి జగన్‌మోహన్‌రాజు



రాజంపేట అర్బన్, నవంబరు 26 ప్రభాతవార్త

బ్రాహ్మణపల్లె బూత్‌కమిటి కన్వీనర్ శవన సురేష్‌నాయుడు హత్య కేసును పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని రాజంపేట నియోజకవర్గ సీనియర్ తెలుగుదేశం నేత చమర్తి జగన్‌మోహన్‌రాజు డిమాండ్ చేశారు. శనివారం బ్రాహ్మణపల్లెలో సురేష్‌రాజు మృతదేహం వద్ద పార్టీ నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురేష్‌నాయుడు మృతి అనుమానాస్పదంగా ఉందన్నారు. హత్య చేశారని కుటుంబ సభ్యులు వాపోతున్నారని గుర్తు చేశారు. మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సురేష్‌మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. అనంతరం అంత్యక్రియల్లో వందలాది మంది తెలుగుదేశంపార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌డి ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

### మండల అధ్యక్షులు చల్లా సురేంద్ర



నందలూరు, నవంబరు 26 ప్రభాతవార్త

నందలూరు మండల సమతాసైనికదళ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతి పరిధిలోని ఇసుకపల్లె గ్రామంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంస్థ మండలాధ్యక్షుడు చల్లా సురేంద్ర మాట్లాడుతూ హిందువులకు భగవద్గీత, ముస్లింలకు ఖురాన్, క్రిస్టియన్స్‌కు బైబిల్ ముఖ్యమైనవి. అలాగే భారత ప్రజలకు రాజ్యాంగం చాలా పవిత్రమైనదన్నారు. దేశంలో బడుగు బలహీన దళిత కులాలకు న్యాయం జరిగేలా రూపొందించిన రాజ్యాంగం నేడు రాజకీయ నాయకులు వారికి అనుగుణంగా మార్చుకొంటూ వెళ్లడం అనేది చాలాదారుణమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్‌పిసిఐ జిల్లా అధ్యక్షుడు దేవిడ్‌కళ్యాణ్‌రాజ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్, సమతాసైనికదళ్ మండల ఉపాధ్యక్షుడు జంపయ్య, ప్రధాన కార్యదర్శి చాపల మధుసూదన్‌రావు, సభ్యులు కిరణ్, నాగరాజు, ప్రవీణ్, సుబ్రమణ్యం, జతిన్, కనకయ్య, రాబిన్‌సన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తిని దైవ స్వరూపంగా భావించడమే అయ్యప్పదీక్ష పరమార్థం

### - శరణమయ్యప్ప అంటూ నినదించిన అయ్యప్ప భక్తులు



లక్కిరెడ్డిపల్లె, నవంబరు 26, ప్రభాతవార్త:

చిన్నా, పెద్దా అని తేడా లేకుండా ప్రతి వ్యక్తిని దైవ స్వరూపంగా భావించడమే అయ్యప్ప దీక్ష పరమార్థమని లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, రామాపురం ఏపీవో మద్దిరేవులు సురేంద్రనాథ్‌రెడ్డిల ఆధ్వర్యంలో గురుస్వాములు రమణ, నరసింహారెడ్డి, గంగయ్యలు నిర్వహించిన అంబులం పూజకు మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. లక్కిరెడ్డిపల్లె అయ్యప్ప స్వామి అంబులం పూజను గురుస్వాములు, అయ్యప్ప స్వామి భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప దీక్షతో ఆధ్యాత్మిక చింతన పెరగడమే కాకుండా దురలవాట్లకు దూరమై సంపూర్ణ ఆరోగ్యం క్రమశిక్షణతో కూడిన జీవన విధానం, ధార్మిక భావాలు అలవరుచుకోవచ్చని తెలిపారు. అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా అంబులం పూజ ఏర్పాటు చేయడంతో అయ్యప్ప భక్తులతో లక్కిరెడ్డిపల్లె మారుమోగింది. భారీ ఎత్తున అయ్యప్ప భక్తులు తరలిరావడంతో స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప భజనలు చేశారు. మద్దిరేవఉల సుదర్శన్‌రెడ్డి అయ్యప్ప భక్తులకు పలు రకాల వంటలతో కూడిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకోవాలి



జమ్మలమడుగు, నవంబరు 26, ప్రభాతవార్త:

ముద్దనూరు మండల జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్‌రెడ్డి అధ్యక్షతన రోటరీ క్లబ్ జమ్మలమడుగు వారి తరుపున రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కుండా భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చక్కగా చదువుకొని భారతదేశానికి భావి పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. మండల విద్యాశాఖాధికారి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి చక్కగా చదువుకుని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలన్నారు. మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి, రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి, రాజ్యాంగం పట్ల కర్తవ్యంతో గౌరవంతో కూడిన సూచనలు, సలహాలు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు గురుకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కెనెరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.


## రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తే శిక్షలు తప్పవు



చిట్వేలి, నవంబరు 26 ప్రభాతవార్త

ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని సేకరించి అక్రమ రవాణా చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని, శిక్షలు తప్పవని మండల తహశిల్దారు మురళీకృష్ణ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని తిమ్మాయపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి బియ్యాన్ని సేకరించి అక్రమంగా నిల్వ ఉంచి రవాణాకు సిద్ధంగా ఉన్న 17 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తాను తెలిపారు. తనిఖీ కేంద్రాల వద్ద అధికారులు రేషన్ రవాణా వాహనాలపై కచ్చితత్వంతో వ్యవహరించాలని అన్నారు. గ్రామాల్లో లబ్దిదారులు రేషన్ బియ్యం అమ్మకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శేషంరాజు, విఆర్ఓ ఉదయ్‌కుమార్, మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు శివప్రసాద్‌లు పాల్గొన్నారు.

## భారత అభ్యుదయవాది అంబేద్కర్



చిట్వేలి, నవంబరు 26 ప్రభాతవార్త

భారత అభ్యుదయవాది, ముందు చూపుతో అన్ని వర్గాల అభివృద్ధి కోసం రాజ్యాంగం నిర్మించిన గొప్ప మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని చిట్వేలి గ్రామ ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. 73వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కోడూరు - రాపూరు సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర సమతాసైనికదళ్ రాయలసీమ కన్వీనర్ రంపా అంజన్న, కోకన్వీనర్ రాజబోయిన ప్రకాశంతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు మంద నాగేష్, మంద యానాది, ఏమిక నారాయణ, అగ్రహారం పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు మండల మానవహక్కుల పరిరక్షణ ఛైర్మన్ హరి, వైస్ ఛైర్మన్ జనార్ధన, సెక్రటరి రాము, జనరల్ సెక్రటరి హాజరత్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన గొప్పతనాన్ని కొనియాడారు.

## ఆమాద్మీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

మదనపల్లెక్రైం, నవంబర్ 26 ప్రభాతవార్త :



మదనపల్లెలో ఆమాద్మీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి కొంగడి క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక టౌన్‌బ్యాంక్ సర్కిల్‌లో బాహుదా వంక వద్ద జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా కన్వీనర్ తిరుమలరెడ్డి, జిల్లా మహిళా కన్వీనర్ క్రిష్ణ పూజిత, పార్టీకో కన్వీనర్ తిరుమలరెడ్డి, జిల్లా కన్వీనర్ కళ్యాణిలు తొలుత పార్టీ పతాకాన్ని ఎగురవేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తిరుమలరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు, పార్టీ శ్రేణులకు అమాద్మీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సంద్భంగా మాట్లాడుతూ అవినీతి రహిత పాలన ఉంటుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి క్రిష్ణమూర్తి మాట్లాడుతూ ఢిల్లి సిఎం అరవింద్ క్రేజీవాల్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఏపిలో కూడా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు మనోహర్, మల్లికార్జున, గజపతి, సిద్దయ్య, రమేష్, రమణ, మంజునాథ్,

## కలికిరిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

కలికిరి, నవంబర్ 26 ప్రభాతవార్త :

మండలంలో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పాఠశాలల్లో జేఎన్‌టియు కళాశాలలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని మర్రికుంటపల్లె, ఎల్లంపల్లిఆఫ్‌మర్రికుంటపల్లె యూపి స్కూల్‌లో ఇన్‌చార్జ్ హెచ్ఎం చాముండేశ్వరయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ రెడ్డిరామ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాజ్యాంగ రచయిత డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ప్రసాదించిన విలువలు, బాద్యతలను విద్యార్థులు పాటించి బావిభారత పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. రాజ్యాంగం గురించి విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. జేఎన్‌టియు కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ అపర్ణ, ప్రిన్సిపాల్ పివి.సత్యనారాయణ పర్యవేక్షణలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శైలజ, ఆనంద్, సరస్వతమ్మ, అంగన్ వాడీ కార్యకర్త శాంతమ్మ, జేఎన్‌టియు కళాశాల అధ్యాపకులుపాల్గొన్నారు.


## సమస్యలు పరిష్కారానికే గడప గడపకు కార్యక్రమం : ఎమ్మెల్యే

కలికిరి, నవంబర్ 26 ప్రభాతవార్త :

ప్రజల సమస్యలు తెలుసుకొని అర్హత కలిగిన వారికి సంక్షేమ ఫలాలు అందించేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివార కలికిరి పంచాయితీలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు స్వీకరించి వాటిని పరిష్కరించడంలో చొరవ చూపుతున్న ఎంపిడిఓ గంగయ్యను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సతీష్‌రెడ్డి, రమేష్‌కుమార్‌రెడ్డి, గుట్టపాళ్యం సర్పంచ్ ఆర్.వెంకటరెడ్డి, జిల్లా ఎస్‌సిసెల్ కార్యదర్శి హరి, వైసిపి నాయకులు ఈశ్వర్‌గౌడ్,జిల్లా వైసిపి ఇన్‌చార్జ్ విద్యార్థి విభాగం నాయకులు ఎం.నరేష్, మైనార్టీ నాయకులు ఫయాజ్, ఖారద్‌వల్లీ, మండల వైసిపి మైనార్టీ అధ్యక్షులు నూర్‌అహమ్మద్, ఎంపిడిఓ గంగయ్య, ఈఓఆర్‌డి అబ్దుల్‌కలాం ఆజాద్, ట్రాన్స్‌కో ఏఈ ముజిపర్ రెహమాన్, ఏపిఎం దేవసేన, వ్యవసాయ అధికారిణి మమతారెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రోహిణి, సచివాలయ కార్యదర్శి శివ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల ఇబ్బందులు తొలగించాలి

కడప ఏడురోడ్లు, నవంబరు 26, ప్రభాతవార్త:



బిల్టప్ సర్కిల్ ఐటీఐ సర్కిల్ వద్ద ఉన్న బార్ షాపుల వలన మహిళలు తిరుగుటకు ఇబ్బందికరంగా ఉందని ఏపీ రాష్ట్ర మహిళా సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా బషీరున్నీసా ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ మందుబాబులు తాగి వచ్చి పోయే మహిళల పట్ల అసభ్య కరంగా ప్రవర్తిస్తున్నారన్నారు. సీఎం మహిళలకు మద్యపాన నిషేధం అమలు చేస్తామని చెప్పి బార్లు, మద్యంషాపులు పెంచి ఇబ్బందులకు, అవమానాలకు గురిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పద్మకుమారి, చాంద్ బేగం, మగ్బుల్ ప్యారీ, జ్యోతి, లక్ష్మీదేవి, మాధవి, వెన్నెల, వెంకటసుబ్బమ్మ పాల్గొన్నారు.

## 30న మదనపల్లెకు ముఖ్యమంత్రి రాక

మదనపల్లె, నవంబర్ 26 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 30న రానున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అధికారికంగా శనివారం వెల్లడించారు. ఈ మేరకు సిఎం పర్యటన షెడ్యూల్‌ను విడుదల చేశారు. సిఎం కార్యాలయం నుంచి ఉదయం 9గంటలకు బయలుదేరి గన్నవరం ఎయిర్‌పోర్టుకు 9.20నిమిషాలకు చేరుకొని, గన్నవరం ఏయిర్‌పోర్టునుండి 10.20నిమిషాలకు రేణిగుంట ఏయిర్‌పోర్టుకు 10.30గంటలకు రేణిగుంటలో ఏర్పాటుచేసిన హెలిక్యాప్టర్‌లో బయలుదేరి 11గంటలకు మదనపల్లెలోని బిటికళాశాల మైదానంకు చేరుకొంటారన్నారు. 11.10నిమిషాలకు బిటి కళాశాల మైదానం నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 11.30నిమిషాలకు టిప్పుసుల్తాన్ మైదానంలో ఏర్పాటు చేసిన సభాప్రాంగణంకు చేరుకొంటారని తెలిపారు.

## అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం : ఎంపిపి



చాపాడు, నవంబరు 26

ప్రభాతవార్త :

తమ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గ స్థాయి నుండి. గ్రామస్థాయి వరకు చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు టిడిపి నాయకులు సిద్ధంగా ఉండాలని చాపాడు మండల అధ్యక్షులు లక్ష్మయ్య సవాల్ విసిరారు. శనివారం మండల కేంద్రమైన చాపాడులో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు అభివృద్ధిపై అసత్య ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కుల. మత .పార్టీలకతీతంగా సంక్షేమం. అభివృద్ధి రెండు కన్నుల వలె జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపయనిస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్లో ఉన్న రోడ్లన్నికోట్లు వెచ్చించి చేసామని గుర్తు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జన్మభూమి కమిటీ పేరుతో ప్రజలు నాన్న ఇబ్బందులు పడ్డారన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయన్నారు. ఇప్పటికైనా టిడిపి నాయకులు బురద సల్లే మాటలు మాలుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఈయన వెంట మాజీ జడ్పిటిసి సభ్యులు ఎస్సార్ బాల నరసింహారెడ్డి. అన్నవరం రామ్మోహన్ రెడ్డి. ఖాదర్ పల్లి జైనుల్లా . జయరామిరెడ్డి. పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## పిల్లలలో ప్రతిభను వెలికి తీయడానికే కౌశల్



రాయచోటి, నవంబర్ 26

ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల ప్రతిభను వెలికి తీయటానికే కౌశల్ క్విజ్, పోస్టర్ ప్రెసెంటేషన్ పోటీలు అని డైట్ ప్రిన్సిపాల్ శివభాస్కర్ అన్నారు. జిల్లా స్థాయి కౌశల్ పోటీలను డైట్ స్కూల్ లో ఆయన ప్రారంభించిన. కౌశల్ క్విజ్ లో జిల్లా స్థాయి ప్రథమ స్థానం నందిని, రేణుక, అంజలి జడ్పీ హైస్కూల్ దేవపట్ల, ద్వితీయ స్థానం తనూజ, రూప, మణిదీప్ జడ్పీ హైస్కూల్ పాటూరు, తృతీయ స్థానం మనోజ్ కుమార్, యోగనందిని, సన్నిజా జడ్పీ హైస్కూల్ కట్టావారిపల్లి సాధించారు. పోస్టర్ ప్రెసెంటేషన్ లో జిల్లా స్థాయి ప్రథమ స్థానం రెడ్డి పరిమళ జడ్పీ హైస్కూల్ బసిని కొండ, ద్వితీయ స్థానం గురుచరణ్ జడ్పీ హైస్కూల్ గట్టు, తృతీయ స్థానం జడ్పీ హైస్కూల్ శ్రావ్యశ్రుతి కలికిరి మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల సాధించారు. ఈ కార్యక్రమంలో కౌశల్ జిల్లా కోఆర్డినేటర్ శివలక్ష్మి, ఏపీకాస్ట్ జిల్లా కోఆర్డినేటర్ రవీంద్రరెడ్డి, జిల్లా సైన్స్ ఆఫీసర్ ఓబుల్ రెడ్డి, ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు, స్టేట్ కౌశల్ టీం మధుమతి, బాబాఫక్రుద్దీన్, కౌశల్ జిల్లా టీం ఆంజనేయులు, గైడ్ టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

### - ఎస్‌బివిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ వెంకటసుబ్బా రెడ్డి

బద్వేలు అర్బన్, నవంబరు 26 ప్రభాతవార్త :

దాదాపు 200 సంవత్సరాల బ్రిటీష్ పరిపాలనలో దోపిడీకి గురై అస్తవ్యస్థమైన భారత దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపించడంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషించిందని, కాబట్టి రాజ్యాంగాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత అని బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ వెంకటసుబ్బా రెడ్డి తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని కళాశాల సెమినార్ హాల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ 1946 డిసెంబరు 9వ తేదీన మొదలుపెట్టిన రాజ్యాంగం పూర్తి కావడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు సమయం పట్టిందని, 1949 నవంబరు 26వ తేదీన ఆమోదం పొందిందని, ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా నిలిచిందన్నారు. డా॥ బి.ఆర్.అంబేద్కర్ సారథ్యంలో రాజ్యాంగ రూపకల్పన జరిగిందన్నారు. ఇప్పటికి 73 రాజ్యాంగ దినోత్సవాలు జరుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల సమన్వయకర్తలు డా॥ దొరస్వామి నాయక్, సి.హెచ్.ఈశ్వరయ్య, మహేష్, ఆంగ్ల భాష అధ్యాపకులు హరిహరనాథ రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## సొంత వైద్యం ప్రమాదకరం

### - డా॥ వినయ్ కుమార్

బద్వేలు అర్బన్, నవంబరు 26 ప్రభాతవార్త :

సొంత వైద్యం ప్రమాదకరం అని తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వినయ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని అనంతరాజపురం (లక్ష్మీపాలెం)లో శనివారం హెల్త్ క్లీనిక్‌ను నిర్వహించి పలువురికి వైద్య సేవలందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విలేజ్ క్లీనిక్ ద్వారా ప్రజల వద్దకే వైద్యం అందించే విధంగా హెల్త్ క్లీనిక్‌లో ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తుందని తెలియజేశారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళి వేలకు వేలు పోగొట్టుకోవద్దన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇళ్ళ వద్దనే కదలలేని రోగులను చూడడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, సూపర్‌వైజర్ వెంకటమ్మ, 104 రవి శంకర్, సిహెచ్ఓ శిరీష, హెల్త్ అసిస్టెంట్ జనార్ధన్‌రావు, వైద్య సిబ్బంది స్వాతి, ఈశ్వరమ్మ, కృష్ణవేణి, ఓబులమ్మలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక



చిట్వేలి, నవంబరు 26 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు చిట్వేలి వెంకటరాజుపల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, అనంతకృష్ణలు శనివారం తెలియపరిచారు. పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో వాలీబాల్ అండర్-17 విభాగంలో చిట్వేలి మండల పరిధిలోని జిల్లా ఉన్నత పాఠశాల నుంచి రెడ్డి శివ, వెంకటరాజుపల్లె ఉన్నత పాఠశాల నుంచి షేక్ మహ్మద్‌లు ఎంపికైనట్లు వారు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవడంపై ఆనందం వ్యక్తపరిచారు. ఇరు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు దేవిడ్‌ప్రసాద్, శివశంకర్, ఉపాధ్యాయులతో కలిసి ఆయా పాఠశాలల్లో వారిని అభినందించి సత్కరించారు.

## బహుజనుల పితామహుడు డా.బీఆర్ అంబేద్కర్



ఓబులవారిపల్లె, నవంబరు 26, ప్రభాతవార్త:

భారత దేశ రాజ్యాంగ పితామహుడు బహుజనుల ఆశాజ్యోతి డా.బీఆర్ అంబేద్కర్‌ను రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్మరించుకుంటూ ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నామని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం ఓబులవారిపల్లె మండలం చిన్నఓరంపాడు క్రాస్ రోడ్డు వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదే స్థానంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు భూమి పూజ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఓబులవారిపల్లెలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న కళ సాకారమైందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఓబులవారిపల్లె మండల అధికారుల సహాయారంతో అందరి ఇష్టానుసారం భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని నిర్మించేందుకు సన్నాహాలు పూర్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర నాయకులు నాగేంద్ర, గంగిరెడ్డి, మైనార్టీ నాయకులు రఫీ, సర్పంచ్‌లు జయపాల్‌రెడ్డి, పాపిరెడ్డి, జరుగు నారాయణరెడ్డి, ముక్కా మధుసూదన్‌రెడ్డి, నాగా శివశంకర్‌రెడ్డి, ముక్కా రమేష్‌రెడ్డి, ఎండీవో విజయారావు, తహసీల్దార్ పీర్ మున్నీ, ధ్వజారెడ్డి, సుధాకర్ రాజు తదితర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాలజ్ఞాని సన్నిధిలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



బ్రహ్మంగారి మఠం, నవంబరు 26 ప్రభాతవార్త :

జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామివారిని మైదుకూరు శాసన సభ్యులు శెట్టిపల్లె రఘురామి రెడ్డి, ధర్మపత్ని ప్రభావతమ్మ దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. శాసన సభ్యులు రఘురామి రెడ్డికి ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పూర్వపు మఠాధిపతులు శ్రీ వీరబోగ వసంత వేంకటేశ్వర స్వామి చిన్న కుమారుడు శ్రీ దత్తాత్రేయ స్వామి ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని శాలువాతో సన్మానించారు. అనంతరం శ్రీ జగన్మాత ఈశ్వరీదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి శ్రీ ఈశ్వరీదేవి మఠం పీఠాధిపతి తమ్ముడు సంపత్ కుమార్ స్వామి ఆలయ లాంచనాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షులు వీరనారాయణ రెడ్డి, విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ గొడ్లవీటి సుబ్రమణ్యం, సప్లయర్స్ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ సోమిరెడ్డిపల్లె రామయ్య, బోలా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అత్త, మామలను దూరం చేస్తూ వేరు కాపురం క్రూరత్వమే

### సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు

### తల్లిదండ్రుల బాగోగుల బాధ్యత కుమారుడిదే

### వారిని వదలాలని భార్య పట్టుబడితే భర్త విడాకులు కోరవచ్చు

బద్వేలు లీగల్, నవంబరు 26 ప్రభాతవార్త :

కని పెంచిన అమ్మ, నాన్నలను వదిలి కట్టుకున్న తనతోనే వేరు కాపురం పెట్టాల్సిందే అని భార్య భర్తను ఒత్తిడి చేస్తే ఆమెకు విడాకులు ఇవ్వవచ్చని సుప్రీం కోర్టు ఇటీవల స్పష్టం చేస్తూ సంచలనాత్మక తీర్పునిచ్చింది. హిందూ సమాజంలో తల్లిదండ్రుల యోగ క్షేమాలు చూడటం ప్రతి కుమారుడి విద్యుక్త ధర్మం. ఇది సర్వ సాధారణ ప్రక్రియ అని తెలిపింది. భర్తను ఆయన తల్లిదండ్రుల నుండి వేరు చేయాలని భార్య ప్రయత్నించడం క్రూరత్వమే అని, అలాంటప్పుడు విడాకులు కోరవచ్చునని తెలిపింది. జస్టిస్ ఏ.ఆర్.దవే, జస్టిస్ లావు నాగేశ్వరరావు ల ధర్మాసనం కర్ణాటకకు చెందిన ఓ వ్యక్తి కేసులో ఈ తీర్పును వెలువరించింది. క్రింది కోర్టు అతనికిచ్చిన విడాకులు చెల్లవు అంటూ 2001 లో కర్ణాటక హై కోర్టు చెప్పిన తీర్పును సుప్రీం ధర్మాసనం పక్కన పెట్టింది. "వేరు కాపురం పెడుదామని భార్య కోరితే తగిన కారణం ఉండి తీరాలని" అని ధర్మాసనం తెలిపింది. కనీ పెంచి చదివించిన తల్లిదండ్రుల బాగోగులను చూడటం కుమారుడి యొక్క నైతిక పరమైన, చట్ట పరమైన బాధ్యత అని పేర్కొనింది. మనం వేరుగా ఉందాం అనడం మన సంస్కృతి, మానవతా విలువలకు, నైతిక విలువలకు దూరం కావడమేనని, ఇది పాశ్చాత్య ధోరణి అని తెలిపింది. ఈ తీర్పు వేరు కాపురం పెడతామని కోరే ప్రతి ఒక్క భార్యకు కనువిప్పు కావాలనే విషయం అవగతమవుతూ ఉన్నది. ఈ తీర్పు యావన్మంది భార్యా భర్తలు మనసా వాచా కర్మన సిరసావహిస్తూ శాంతియుత సహజీవనం చేయాలని ఈ తీర్పు తేటతెల్లం చేసింది.

## రాజంపేట హౌస్‌బిల్డింగ్ సొసైటికి 28 నుంచి నామినేషన్‌లు

### ఎన్‌జిఓలు విజ్ఞతతో కార్యవర్గాన్ని ఎన్నుకోవాలి

### జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, చంద్రశేఖర్‌రెడ్డి





రాజంపేట అర్బన్, నవంబరు 26 ప్రభాతవార్త

రాజంపేట ఎన్‌జిఓ హౌస్‌బిల్డింగ్ సొసైటి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనట్లు జిల్లా ఎన్‌జిఓ సంఘం అధ్యక్షులు డి.శ్రీనివాసులు, కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డిలు తెలిపారు. శనివారం ఎన్‌జిఓ హోంలో జిల్లా ఎన్‌జిఓ సంఘం, రాజంపేట ఎన్‌జిఓ సంఘం సమావేశమైంది. సమావేశంలో వారు మాట్లాడుతూ సోమవారం నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. సంఘంలో 932 మంది సభ్యులు ఉండగా 81 మందికి మాత్రమే ఓటుహక్కు కల్పించి నచ్చినవారికి స్థలాలు కేటాయించారన్నారు. దీంతో పోలీసు కేసులు, కోర్టు కేసులు నడుస్తున్నాయన్నారు. ఇలాంటి తరుణంలో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని ఎన్‌జిఓలకు సూచించారు. చిత్తూరు జిల్లా మలేరియా అధికారిగా పనిచేస్తున్న ఎల్.శ్రీనివాసులు ఎన్‌జిఓ సంఘానికి ద్రోహం చేశారన్నారు. ఈ సమావేశంలో రాజంపేట ఎన్‌జిఓ సంఘం అధ్యక్షులు ఎస్‌వి రమణ, పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి పిచ్చయ్య, ఎన్‌జిఓ సెక్రటరి చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్‌రాజు, వరదయ్య, జాయింట్ సెక్రటరిలు సుబ్బరాయుడు, వెంకటేశ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు పెద్దఎత్తున అన్నదానం



నందలూరు, నవంబరు 26 ప్రభాతవార్త

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక ఆలయమైన సౌమ్యనాథస్వామి ఆలయంలో శనివారం భక్తులకు పెద్దఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు సౌమ్యనాథ అన్నదాన ట్రస్టు కోశాధికారి చక్రాల రామసుబ్బమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగిరెడ్డిపల్లె గ్రామ పంచాయతి అరవపల్లె గ్రామానికి చెందిన అలిశెట్టి చిన్నమ్మ 7వ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు బాలాజి శివశంకర్‌తో పాటు పలువురు భక్తులు విరాళాలతో ఈ అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి శుక్ర, శనివారాల్లో ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. త్వరలో భక్తుల సహకారంతో ప్రతిరోజు అన్నదానం ఏర్పాటుకు ట్రస్టు అధ్యక్షులు యెద్దల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ప్రణాళిక రూపొందిస్తున్నామని అన్నారు. అన్నదాన ట్రస్టుకు సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు గంటా వాసుదేవయ్య, చక్రాల సాయినాథ్, పెంచలయ్య, వరదయ్య, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల సంరక్షణ తప్పనిసరి : ఆర్డీఓ



పులివెందుల రూరల్, నవంబరు 26, ప్రభాతవార్త :

ప్రభుత్వ వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థినిల సంరక్షణ తప్పనిసరి అని పులివెందుల ఆర్డీవో వెంకటేశులు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వసతిగృహాల వెల్ఫేర్ ఆఫీసర్లు, వార్డన్‌లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాల్లోని విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడమే కాకుండా వారి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

## గడప గడపలో సంక్షేమ పథకాలు



జమ్మలమడుగు, నవంబరు 26, ప్రభాతవార్త:

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జమ్మలమడుగు ఎమ్మెల్యే డా.మూలే సుధీర్‌రెడ్డి పెద్దముడియం మండలం చిన్నముడియం సచివాలయం పరిధిలోని చదిపిరాళ్ల గ్రామంలో పర్యటించి ప్రజలతో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క అర్హత గల లబ్ధిదారుకు ప్రభుత్వం నుంచి ఎంత మేరకు లబ్ధి చేకూరిందో వివరించి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సింగం సుధాకర్‌రెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, చిన్నముడియం వైసీపీ నాయకులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.